చెరువు నిండుగా.. సాగు దండిగా

- సరస్వతి కాల్వ నీటితో పెరిగిన సాగు
- లక్ష్మణచాంద మండలంలో నిండుకుండలా చెరువులు
- పూర్తిస్థాయిలో సాగవుతున్న ఆయకట్టు భూములు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు


నిండు కుండలా లక్ష్మణచాంద ఊర చెరువు


రాచాపూర్-వడ్యాల్ చెరువు కింద సాగవుతున్న వరి పంటలు

లక్ష్మణచాంద: ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి సరస్వతి కాల్వ ద్వారా నిర్మల్ జిల్లాకు సాగునీరు అందుతుంది. ప్రాజెక్టులో నీరు ఉండటంతో వారబందీ పద్ధతిన యాసంగి పంటలకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సరస్వతి కాల్వ ద్వారా వచ్చే నీటితో లక్ష్మణచాంద మండలంలోని ఊర చెరువులు నిండుకుండలా మారాయి. దీంతో తమ భూములు పూర్తిస్థాయిలో సాగవుతున్నాయని ఆయా గ్రామాల్లోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని గొలుసుకట్టు చెరువులే..

లక్ష్మణచాంద మండలంలో ఉన్నవన్ని గొలుసుకట్టు చెరువులే. ఒక చెరువు నిండితే దాని నుంచి మరో చెరువు నింపే అవకాశం ఉంటుంది. మండలంలోని వడ్యాల్, రాచాపూర్, పీచర, ధర్మారం, పార్పెల్లి, లక్ష్మణచాంద, చామన్‌పెల్లి, తిర్పెల్లి, చింతల్‌చాంద, మల్లాపూర్ తదితర గ్రామాల్లోని చెరువులు సరస్వతి కాల్వ ద్వారా వచ్చే నీటితో నిండుకుండలా మారాయి. మొదట వడ్యాల్ గ్రామంలోని చెరువు, తర్వాత లక్ష్మణచాంద ఊర చెరువు.. అనంతరం పుల్పేరు చెరువు, చామన్‌పెల్లి ఊరచెరువు, తిర్పెల్లి చెరువు నుంచి చింతల్‌చాంద చెన్న చెరువు ఒకదాని నుంచి మరో చెరువులోకి నీటిని తరలించి నింపే సౌకర్యం ఉంది. ప్రస్తుతం చెరువులు నిండుకుండలా మారడంతో చెరువులు కింద భూములున్న రైతులు రెండో(యాసంగి) పంటను సాగు చేసుకుంటున్నారు.

సందిగ్ధం నుంచి సాగులోకి..

నెల రోజులు కిందటి వరకు చెరువుల్లో నీళ్లు లేకపోవడంతో యాసంగి పంటను సాగు చేయాలో.. వద్దోనని తెలియక రైతులు సందిగ్ధంలో ఉన్నారు. కానీ సరస్వతి కాల్వ ద్వారా జిల్లాకు సాగు నీటిని విడుదల చేయడంతో మండలంలోని చెరువులు నిండుకుండలా మారాయి. దీంతో చెరువుల కింద గుంట భూమి ఖాళీ లేకుండా రెండో పంటగా వరినే సాగు చేస్తున్నారు.

ఆరువేల ఎకరాల్లో సాగు

లక్ష్మణచాంద మండలంలో మొత్తం 10,500 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా.. అందులో చెరువుల నీటితోనే సుమారు ఆరు వేల ఎకరాల్లో వరి పండిస్తున్నారని మండల వ్యవసాయాధికారి మంగ్లారపు ప్రవీణ్‌కుమార్ తెలిపారు.


వడ్యాల్ చెరువులోకి వస్తున్న సరస్వతి నీళ్లు

కాల్వ నీటితోనే నాట్లు వేశాం



సరస్వతి కాల్వ ద్వారా నీటిని విడుదల చేయడంతో మా గ్రామంలో ఉన్న గొలుసుకట్టు చెరువులు నిండుకుండలా మారాయి. మేం కూడా కాల్వ నీటితో నాట్లు వేశాం. గతంలో యాసంగికి నీరు రాక భూములను ఖాళీగా వదిలేసేవాళ్లం. – నర్సారెడ్డి, లక్ష్మణచాంద

సంతోషంగా ఉంది..



మా గ్రామంలోని నాలుగు చెరువుల్లో నీళ్లు లేక వెలవెల బోయాయి. నాట్లు వే యలేదు. కానీ వారబందీ పద్ధతిన వచ్చే సరస్వతి కాల్వ నీటితో చెరువులను నింపుకొన్నాం. చెరువుల కింద భూముల్లో వరి నాట్లు వేశాము.. సంతోషంగా ఉంది. – అశోక్, చింతల్‌చాంద

బాధిత కుటుంబాలకు పరామర్శ

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో లోలం భూమన్న కుమార్తె తేజశ్రీ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని మున్నూరుకాపు సంఘం తాలుక అధ్యక్షుడు రోల్ల రమేశ్ పరామర్శించారు. కార్యక్రమంలో భోజన్న, తోట గంగాధర్, సంజయ్, రవి, హన్మాండ్లు, సంతోష్, సాయారెడ్డి, రాందాస్, శంకర్, సాయినాథ్, మాధవ్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీ గ్రామంలో దినాజీ పటేల్ అనారోగ్యంతో మరణించారు. సోమవారం బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ పరామర్శించారు. బీజేపీ నాయకులు భూమన్న, సాయినాథ్, వెంకట్, రమేశ్‌పటేల్ ఉన్నారు.

జాన్సన్‌నాయక్ నివాళి

ఖానాపూర్: మండలంలోని రాజురా గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు బద్దిరాజు తల్లి బుచ్చవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్ పరామర్శించారు. అనంతరం ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు. వారి వెంట నిమ్మా నాయక్ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కుంటాల: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏఐఎంఐఎం భైంసా పట్టణ అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఓలా ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. హెచ్ఎం రాహుల్‌కుమార్, కౌన్సిలర్ మహమ్మద్ ఖాదర్, ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ యూనుస్, రఫీక్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముధోల్: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్ తీగల మరమ్మతులు దృష్ట్యా అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉపాధి పనులు ప్రారంభం

ముధోల్: మండలంలోని చింతకుంట తండాలో సోమవారం ఉపాధిహామీ పనులు ప్రారంభించినట్లు టీఏ దేవిదాస్ తెలిపారు. కూలీలు తమకు నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. రోజు విధిగా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు.

మెడికల్ షాప్ సీజ్


షాప్ వద్ద అధికారులు

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామంలో అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న సూర్య చంద్ర మెడికల్ షాపును సోమవారం డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సీజ్ చేశారు. అందులో ఉన్న మందులను స్వాధీనం చేసుకున్నారు. అనుమతుల్లేకుండా మెడికల్‌షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిర్మల్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఎ.శ్రీలత, వి.శ్రీకాంత్, ఎస్.శ్రీలత, ఏడీ నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావ్

భైంసాటౌన్: పట్టణంలోని సుద్దవాగు శివాలయంలో సోమవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.

విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానం

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని పి.ఈశా పాఠక్‌ను సోమవారం ముధోల్ ఎమ్మెల్యే రామారావ్‌రావు పటేల్ సన్మానించారు. ఈనెల 3న నిర్వహించిన చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచినందుకు అభినందించి సన్మానించారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్నయాదవ్, చైర్మన్ భీంరావుదేశాయి తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన బాబా ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న అర్చకులు

ఖానాపూర్: పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అర్చకులు రామోజుల రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, ఖానాపూర్ సీఐ మోహన్, ఎస్సై లింబాద్రి, కొక్కుల ప్రదీప్, శేఖరయ్య, నారాయణ రావు, శ్రీనివాస్‌రెడ్డి, గంగారావు, లక్ష్మణరావు, కిశోర్, జితేందర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

ఉచిత విద్యుత్ సద్వినియోగం చేసుకోవాలి


గ్రామస్తులతో విద్యుత్‌శాఖ అధికారులు

కడెం: అర్హులైన ఎస్సీ, ఎస్టీలు ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీఈ నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని మారుమూల ప్రాంతమైన గంగాపూర్‌లో గ్రామస్తులతో డీఈ సమావేశమై మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ధృవీకరణ పత్రాలు సమర్పించి ఇళ్లలో 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలని సూచించారు. బిల్లులు సకాలంలో చెల్లించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించాలని వినియోగదారులను కోరారు. వారి వెంట ఏడీఈ కౌట్టి శ్రీనివాస్, సిబ్బంది సంతోష్, గంగన్న తదితరులు ఉన్నారు.

తాజా మాజీ సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం


కుభీర్ మండలం పార్డి(బి)లో..

కుభీర్: మండలంలోని పార్డి(బి) పంచాయతీ కార్యాలయంలో సోమవారం తాజా మాజీ సర్పంచ్ తూము పుష్ప, వార్డు సభ్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఐదేళ్లలో వారు చేసిన గ్రామాభివృద్ధిని కొనియాడారు. బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి కమల్‌సింగ్ ఉన్నారు.

పెంబి: మండలంలోని మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం తాజా మాజీ సర్పంచ్ చెరుపూరి సుధాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు. వీడీసీ సభ్యులు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.


కుంటాలలో మాజీ సర్పంచ్‌లతో ఎంపీపీ

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో తాజా మాజీ సర్పంచ్ దుమ్‌నాయక్, వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి సహకరించిన వారందరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. శ్యామ్‌రావు, హీరాలాల్, గజానంద్‌నాయక్, పండు సురేశ్, లచ్చిరాం, జీవన్, మురళి, గణేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ అప్పగజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో తాజా మాజీ సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం, వైస్‌ఎంపీపీ మౌనిక నవీన్, సర్పంచుల సంఘం మండల కన్వీనర్ ముజిగి ప్రదీప్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు గౌస్, ఎంపీటీసీలు కట్ట రవి, సుధాకర్, సునంద గిరీశ్‌కుమార్ పాల్గొన్నారు.


కడెం: కొండుకూర్‌లో సన్మానం పొందిన నేతలు

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామ పంచాయతీలో సోమవారం తాజా మాజీ పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించి స్వీట్లు తినిపించారు. ఐదేళ్లలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన సర్పంచ్ గొళ్ల వేణుగోపాల్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భీమేశ్, వార్డుసభ్యులు సతీశ్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, కళావతి, రమాదేవి, గంగామౌళి, తదితరులు ఉన్నారు.

'గావ్ చలో అభియాన్' విజయవంతం చేయాలి

ముధోల్: గావ్ చలో అభియాన్‌ను విజయవంతం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి పనులను గడపగడపకూ వెళ్లి వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. గావ్‌చలో అభియాన్ కన్వీనర్ దేవోజీ భూమేశ్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముత్యంరెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ నర్సారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్, మండలాధ్యక్షుడు ఓతన్న, తాటివార్ రమేశ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్

సమయపాలన పాటించాలి

భైంసాటౌన్: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్ అన్నారు. సోమవారం పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించా రు. ఈ మేరకు ఆవరణలో కలియదిరుగుతూ హా స్ట ల్ గదులు, వంటశాల, మూత్రశాలలు, మరుగుదొ డ్లు, పరిసరాలు తనిఖీ చేశారు. అనంతరం రి కార్డులు, ఉపాధ్యాయుల జాబ్‌చార్ట్ పరిశీలించారు. వి ద్యార్థులకు అందిస్తున్న వసతుల గురించి హెచ్‌ఎం స్వర్ణ మంజుల, హెచ్‌డబ్ల్యూవో కవితను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పలువురు బీజేపీ నాయకులు సోలంకి భీంరావు, శంకర్ ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న భైంసా ఎంపీపీ రజాక్

వరి సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

లక్ష్మణచాంద: వరి సాగు చేస్తున్న రైతులు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వ్యవసాయాధికారులు సూచించిన మందులనే వినియోగించాలని పీచర ఏఈవో పవిత్ర పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పీచరలో సాగవుతున్న వరి పంటలను ఏ ఈ వో రైతులతో కలిసి పరిశీలించారు. కాండం పురుగు తెగులు నివారణకు తీసుకోవాల్సిన పద్ధతుల గురించి వివరించారు.


పంటను పరిశీలిస్తున్న ఏఈవో పవిత్ర

'ప్రధాన ప్రతిపక్షంగా నిలబడాలి'

ఖానాపూర్: ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రధాన ప్రతిపక్షంగా పోరాడాలని బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొప్పుల నరేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ భవనలో విలేకరులతో మాట్లాడారు. కొందరు పార్టీ నాయకులు మధ్యవర్తులుగా ఉండడంతోనే బీఆర్ఎస్ ఓటమి పాలైందన్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లినవారికి ప్రాధాన్యం ఇచ్చేలా అధిష్టానం దృష్టి సారించాలని పేర్కొన్నారు. వారి వెంట పలువురు నాయకులు పుప్పాల గజేందర్, దాడిశెట్టి రాజిరెడ్డి, వెంకటప్పయ్య, దివాకర్, తదితరులు ఉన్నారు.

షాపింగ్‌మాల్ ప్రారంభంతో ట్రాఫిక్‌జామ్

- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో చైన్‌గేట్ బస్ డిపో పక్కన ఓ షాపింగ్‌మాల్ సోమవారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవానికి సినీ హీరోయిన్ రావడంతో ఆమెను చూసేందుకు వచ్చినవారు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేశారు. ఆ ప్రాంతంలో మలుపు ఉండటం..ఆ మాల్‌కు సెల్లార్ లేకపోవడంతో రోడ్డుపై నిలిపిన వాహనాలతో ప్రజలు ఇ బ్బంది పడ్డారు. సుమారు ఐదు గంటలపాటు ట్రా ఫిక్ జామ్ అయింది. వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు పోలీసులకు కష్టాలు తప్పలేదు.


ట్రాఫిక్‌ను అదుపు చేస్తున్న పోలీసులు

నిధులు మంజూరు చేయాలి

కడెం: లంబాడాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆల్ ఇండియా బంజార సేవా సంఘం(ఎబీఎస్) జిల్లా గౌరవ అధ్యక్షుడు హపావత్ రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15న అన్ని తండాల్లో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. బంజారా సంఘం నాయకులు సురేశ్‌నాయక్, మోహన్ తదితరులున్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్(జి): ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు ద్యావత్ పోశెట్టి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఎ దుట ఆశవర్కర్ల యూనియన్ మండల కమిటీ సమావేశం అధ్యక్షురాలు గంగామణి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కరోనా రిస్క్ అలవెన్స్ విడుదల చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఈనెల 16న చేపట్టే సమ్మెకు ఆశవర్కర్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. సమావేశంలో గంగామణి, పుష్ప నర్మద, వినోద, సవిత, సుగుణ, లక్ష్మి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

లోకేశ్వరం: మండల కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో కాంగ్రెస్ లోకేశ్వరం మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా సోమ సుధీర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎర్రన్న, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా రాథోడ్ శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మౌలానా, బీసీ సెల్ అధ్యక్షుడిగా సాయినాథ్, రైతు సంఘం అధ్యక్షుడిగా ముత్యంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహ్మద్ షఫీలను ఎన్నుకున్నారు. నాయకులు పండరిగౌడ్, భైండ్ల సాయన్న, అసిబొద్దీన్ పటేల్ తదితరులు ఉన్నారు.


ఎన్నికైన సభ్యులు

'పది' టాపర్లకు ప్రోత్సాహక బహుమతులు

ఖానాపూర్: పదోతరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు మండలంలోని పాతఎల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో అత్యధిక జీపీఏ సాధించిన ప్రతి ఒక్కరికి నగదు, ప్రశంసాపత్రం అందజేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు పోటీతత్వంతో చదివి టాపర్లుగా నిలవాలని కోరారు.

'మీసేవ కేంద్రాలకు కమీషన్లు పెంచాలి'

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజలకు డిజిటల్ సేవలను అందిస్తున్న మీసేవ కేంద్రాలకు కమీషన్లు పెంచాలని జిల్లా మీసేవ కేంద్రాల నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం, ప్రజలకు మధ్య తాము వారధిగా ఉంటూ సేవలందిస్తున్నా 2010 నుంచి కమీషన్లు పెంచడం లేదని వాపోయారు. రెండు ప్రభుత్వాలు మారినా పాత కమీషన్లనే ఇస్తున్నారని.. కమీషన్లు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇందులో జిల్లా మీసేవా కేంద్రాల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.


మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నిర్వాహకులు

యోగాలో ప్రతిభ.. విద్యార్థులకు సన్మానం


విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: బెల్లంపల్లిలో ఈనెల 4న నిర్వహించిన జాతీయస్థాయి యోగా పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. నాలుగు బంగారు, మూడు వెండి, ఎనిమిది కాంస్య పతకాలు సాధించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం జిల్లా కేంద్రంలోని నటరాజ్‌నగర్ శివసాయి పతాంజలి యోగా నేచర్ క్యూర్ సెంటర్‌లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ హాజరై విద్యార్థులను ప్రశంసాపత్రంతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా సాధనతో మనసు, ఇంద్రియాలు, ఆలోచనలు మన ఆధీనంలో ఉంటాయని పేర్కొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు..

జ్యోతిశ్రీ, నవ్యశ్రీ , రజిత, అర్చన, సునీత, లలిత, ఆరాధ్య, నిహారిక, శ్రీనిత్య, విజ్ఞాశ్రీ,విద్వాన్, మిథుల్, శ్రీ గ్యాన్, అన్వేష, సాయి, చైతన్య, శ్రీనిధి జాతీయస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జిల్లా యోగాసన్ అసోసియేషన్ అధ్యక్షురాలు అన్నపూర్ణ–చంద్రశేఖర్, యోగా న్యాయమూర్తి సుమిత్ ముదల్కర్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారులపై చర్యలు తీసుకోవాలి'

నర్సాపూర్(జి): నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రంలోని గొలుసుకట్టు చెరువు కాల్వ భూముల్లో నాలా అనుమతులు జారీ చేసిన తహసీల్దార్, గిర్దావర్, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ (జి) గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని పలువురు వేడుకున్నారు.

పర్సు అప్పగింత

కుభీర్: మండలంలోని సాంగ్వి గ్రామంలో కమల్‌దాస్ అనే వ్యక్తికి సోమవారం ఓ పర్సు దొరకగా దాన్ని ఆయన నిజాయతీగా పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు పర్సులో వెతకగా రూ.9450 నగదు, కమ్మలు, ఆధార్, ఏటీఎంలు ఉన్నాయి. ఆధార్ ఆధారంగా మహారాష్ట్రలోని తోటంబాకు చెందిన అంగన్‌వాడీ డి.సునీతను పిలిచి పర్సు అప్పగించారు. ఆమె భర్తతో కలిసి బైక్‌పై కుభీర్ మీదుగా భైంసా వెళ్లి వస్తుండగా సాంగ్వి బస్‌షెల్టర్ వద్ద పర్సు బెంచీపై పెట్టి మర్చిపోయింది. భైంసా నుంచి కుభీర్ వస్తున్న కమల్‌దాస్ పర్సును చూసి పోలీసులకు అప్పగించాడు.

సన్మానం

ముధోల్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన సీఐ మల్లేశ్‌ను సోమవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రాంనాథ్‌నాయక్, శ్రీనివాస్, ఎంపీటీసీ సునీత పోశెట్టి, బొంత రాఘవులు, పోతారెడ్డి, అనిల్, శివకుమార్ తదితరులు ఉన్నారు.